

రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

Ph: 0866-2452129, Vijayawada

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి(Amaravati) సంపుటి(Vol):7 సంచిక(Issue):31 పేజీలు(Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం 18-ఆదివారం 24, జూలై 2022

ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జగదీప్ ధన్‌కర్

న్యూఢిల్లీ : ఎన్‌డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పశ్చిమబెంగాల్ గవర్నర్ జగదీప్ ధన్‌కర్‌ను బీజేపీ అధిష్టానం ఎంపిక చేసిన విషయం తెలిసిందే. జగదీప్ ధన్‌కర్ మూడు దశాబ్దాలుగా ప్రజాసేవలో ఉన్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన ప్రజల గవర్నర్‌గా పేరు సంపాదించారని కొనిడాయారు. నవభారత్ స్ఫూర్తికి ఆయన జీవితం అద్దం పడుతుందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఆర్థిక, సామాజికపరమైన అనేక అడ్డంకులు, అవాంతరాలు అధిగమించి ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని వివరించారు.

రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ధన్‌కర్ చిత్తోర్‌గఢ్‌లోని సైనిక్ స్కూల్ నుంచి పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఫిజిక్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత, అతను రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. మొదటి తరం ప్రొఫెషనల్ అయినప్పటికీ, అతను రాష్ట్రంలోని ప్రముఖ న్యాయవాదులలో ఒకరిగా నిలిచాడు. ధంఖర్ రాజస్థాన్ హైకోర్టు, భారత సుప్రీంకోర్టు రెండింటిలోనూ ప్రాక్టీస్ చేశారు.

ఎంపీగా, కేంద్రమంత్రిగా ధన్‌కర్ తొలిసారిగా 1989 లోక్‌సభ ఎన్నికల్లో ఝుంఝును

మిగతా 2లో

జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లు

- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లు
- మాట్లాడుతున్న సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్
- ప్రాజెక్టుపై రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌కు అవగాహన
- మార్గదర్శకాలు, నిబంధనలను వివరించిన సీఆర్డీఏ కమిషనర్
- ఈ నెల 20 నుంచి భాగస్వామ్య ప్రాజెక్టులకు ఏర్పాట్లు

అమరావతి: రాష్ట్రంలోని మధ్య ఆదాయ వర్గాలు (ఎంఐజీ) కోరుకునే ఇంటి నిర్మాణం కోసం అవసరమైన ప్లాట్లను అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లను పూర్తి ప్రభుత్వ హామీతో అభివృద్ధి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) కమిషనర్ వివేక్ యాదవ్ తెలిపారు. వాటిని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టాలని నిర యించినట్లు ఆయన వివరించారు. స్మార్ట్ టౌన్‌షిప్‌ల అభివృద్ధి మార్గదర్శకాలు, పాటించాల్సిన నిబంధనలపై చర్చించేందుకు శనివారం సీఆర్డీఏ కార్యాలయంలో రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌తో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

సీఆర్డీఏ అదనపు కమిషనర్ అలీంబాషా, డెవెలప్‌మెంట్ ప్రమోషన్ డైరెక్టర్ ఎం.వెంకటసుబ్బయ్య, క్రెడాయ్ అధ్యక్షుడు కె.రాజేంద్ర, సభ్యులు, నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నెరెడ్కో) సభ్యులు, వాటి పరిధిలోని రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో కమిషనర్ డెవలపర్స్ సందేహాలకు సమాధానం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. సీఆర్డీఏ పరిధితో పాటు ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో స్మార్ట్ టౌన్‌షిప్‌లను చేపట్టనున్నామని, ప్రాజెక్టు అమలుకు జిల్లా స్థాయి కమిటీ (డీఎల్‌సీ) నేతృత్వం వహిస్తుందని వివరించారు.

ప్రాజెక్టుకు 20 ఎకరాలు తప్పనిసరి

డెవలపర్ సంస్థ కనీసం 20 ఎకరాల భూమిని లే అవుట్‌గా అభివృద్ధి చేయాలని, యజమాని పేరుతోనే భూమి ఉండాలని కమిషనర్ సూచించారు. లే అవుట్ అభివృద్ధికి ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం వేగంగా అన్ని అనుమతులు ఇస్తుందని వివరించారు. లే అవుట్లను మౌలిక సదుపాయాలతో సహా 150, 200, 240 గజాల విస్తీర ంలో మూడు రకాల ప్లాట్లను అభివృద్ధి చేయాలని, డెవలపర్ భూమి ఇచ్చినప్పటి నుంచి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు అన్ని అభివృద్ధి పనులపై ప్రభుత్వ పర్యవేక్షణ ఉంటుందని కమిషనర్ వివేక్ యాదవ్ తెలిపారు.

భూమి యజమానికి, ఎంఐజీల్లో ప్లాట్లు కొనుగోలు చేసేవారికి వారధిగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈ నెల 20 నుంచి ఎంఐజీ లే అవుట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, డెవలపర్స్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాగా డెవలప్స్ అడిగిన సందేహాలను వివేక్ యాదవ్‌తో పాటు, ఏపీ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎస్సెట్ మేనేజ్‌మెంట్‌కు చెందిన డొమైన్ ప్రాజెక్ట్ మేనేజర్ సిద్ధార్థ నివృత్తి చేశారు. అలాగే సీఆర్డీఏ ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని పాయకాపురం, తెనాలిలోని చెంచుపేట, మంగళగిరి, ఇబ్రహీంపట్నంలోని ట్రక్ టెర్మినల్ ప్రాంతాల్లో ప్లాట్లను ఈ-వేలం ద్వారా అమ్మకానికి ఉంచామని, రియల్ ఎస్టేట్ డెవలపర్స్ తోడ్పాటునందించాలని కోరారు.

ఎంఐజీ నిబంధనలు ఇవీ..

- రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 88లోని నిబంధనలకు అనుగుణంగా ఎంఐజీ లే అవుట్లు ఉండాలి
- లే అవుట్‌లో పట్టణాభివృద్ధి సంస్థ (యూడీఏ) వాటాగా 40 శాతం కంటే ఎక్కువ విస్తీరాన్ని ఎంఐజీ దరఖాస్తుదారులకు ఇచ్చేందుకు ప్రాజెక్టు అభివృద్ధి సంస్థ ముందుకొస్తే దాన్ని తిరస్కరణ లేదా అంగీకరించే అధికారం జిల్లాస్థాయి కమిటీకి ఉంటుంది
- దరఖాస్తుదారులకు అనువైన ప్రాంతంలో ఎలాంటి వ్యాజ్యాలు, తొకట్టులు లేని కనీసం 20 ఎకరాల భూమిలో మాత్రమే వీటిని ఏర్పాటు చేయాలి
- ఎంఐజీ ప్లాట్ల అనుమతులు, మార్కెట్ విలువ, అమ్మకం ధర వంటి అంశాలు ఎలా ఉండాలో జిల్లా కమిటీ సూచిస్తుంది.
- ప్రాజెక్టు ఏర్పాటు చేసే ఒక ప్రాంతం నుంచి ఒకటికి మించి దరఖాస్తులు వస్తే మార్గదర్శకాలకు అనుగుణంగా అభివృద్ధి సంస్థలను జిల్లా కమిటీ ఎంపిక చేస్తుంది
- ఎంఐజీ ప్లాట్ల అమ్మకపు ధర ఎప్పుడూ మార్కెట్ ధర కంటే కనీసం 10 నుంచి 20 శాతం తక్కువగా ఉండేలా కమిటీ చూడాలి
- లే అవుట్లలో అంతర్గత రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పార్కులు, ఫుట్‌పాత్ తదితర ముఖ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ఎంఐజీలో ప్లాట్లు కావాలనుకునేవారు దరఖాస్తుతో పాటు ప్లాట్ ధరలో 10 శాతం, ఒప్పదం చేసుకునే సమయంలో మరో 10 శాతం, ప్రాజెక్టు పూర్తయ్యాక ప్లాట్ల రిజిస్ట్రేషన్ సమయంలో మిగిలిన 80 శాతం మొత్తాన్ని చెల్లించాలి.

ఎమ్మెల్యే(తాడికొండ) ఏం సాధించడానికి వచ్చారు ?

రాజధాని వార్తలు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రైతులు మరోసారి భగ్గుమన్నారు. వారి నిరసన సెగ స్థానిక ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి బాగా తగిలింది. "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని తుళ్లూరు మండలం మందడంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ దీక్షా శిబిరంలో ఉన్న రైతులంతా ఒక్కసారిగా ఎమ్మెల్యేను కలవడానికి బయలుదేరారు. అయితే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకోవడంతో నిరసన తెలియజేశారు. నిరసన తెలియజేసే హక్కు లేదా? తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మందడంలో పర్యటిస్తున్న సమయంలో రైతులంతా శిబిరం నుంచి రహదారిమీదకు వచ్చి వెలుగుతున్న కొవ్వొత్తులు పట్టుకొని నిరసన తెలియజేయడంతోపాటు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చేందుకు బయలుదేరినవారిని పోలీసులు అడ్డుకోవడంతో రాజధానిలో నిరసన తెలియజేసే హక్కు తమకు లేదా? అని ప్రశ్నించారు. తమ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడానికే వెళుతున్నామని, అయినా ఎందుకు అడ్డుకున్నారంటూ పోలీసులను నిలదీశారు.

ఏం సాధించాలని మందడం వచ్చారు? రైతుల సమస్యలను పరిష్కరించడం చేతకానివారు ఏం సాధించడానికి వచ్చారంటూ నిలదీశారు. తుళ్లూరు మండల ప్రజలు తనకు ఓటు వేయలేదని వ్యాఖ్యానించిన ఉండవల్లి శ్రీదేవి ఇప్పుడు తమ ప్రాంతానికి ఎందుకువచ్చిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పింఛన్లు ఇవ్వకుండా, అసైన్డ్ కౌలు చెల్లించకుండా, ప్రభుత్వం సాకులు చెబుతోందంటూ మండిపడ్డారు.

రోడ్లను తవ్వేవారిని, ఇసుక, మట్టి, అడ్డగోలుగా రాత్రివేళల్లో తరలించేవారిని అడ్డుకోండి రైతులను అడ్డుకోవడం కాదని, వారిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఏపీకి ఏకైక రాజధాని అమరావతి అని, దాన్నే కొనసాగిస్తామంటూ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటనచేసే వరకు తమ ఉద్యమం విరమించేది లేదని స్పష్టంచేశారు. ప్రభుత్వం అమరావతినే రాజధానిగా కొనసాగించాలని కోరుతూ రైతులు చేస్తున్న దీక్షలు త్వరలోనే 1000 రోజులకు చేరువ కాబోతున్నాయి.

పీవీ సింధుకు అభినందనలు ముఖ్యమంత్రి సీఎం జగన్

రాజధాని వార్తలు, అమరావతి: సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ విజేతగా నిలిచిన పీవీ సింధును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు. ఈ ఏడాది మూడో టైటిల్‌ను సొంతం చేసుకున్న సింధును సీఎం జగన్ ట్విటర్‌లో కొనియాడారు. ఆమె ఘనత దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చైనా క్రీడాకారిణి వాంగ్ జి యిపై పీవీ సింధు గెలుపొందింది.

వాంగ్ జి యిపై 21-9, 11-21, 21-15 తేడాతో సింధు విజయం సాధించింది. తొలి సెట్‌లో ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చలాయించిన సింధు.. రెండో సెట్‌లో ఓడిపోయింది. అయితే నిర యాత్మకమైన మూడో సెట్‌లో తిరిగి అదుతేంగా పుంజుకున్న సింధు.. ఈ ఏడాదిలో తొలి సూపర్ 500 టైటిల్‌ను తన ఖాతాలో వేసుకుంది. కాగా, సింధుకు ఈ ఏడాది ఇది మూడో టైటిల్. అంతకుముందు కొరియా, స్విస్ ఓపెన్లను గెలుచుకుంది. ఆమెకు ఇది సింగపూర్ ఓపెన్ తొలి టైటిల్.

K
Real Estate Consultants
Srinivas
93912 73419, 9440662699
Amaravati, Guntur Vijayawada, Vizag

మద్యం దుకాణాలను ప్రైవేటుపరం చేసే ఉద్దేశమే లేదు

- మద్యం దుకాణాలను ప్రైవేటుపరం చేసే ఉద్దేశమే లేదు - వాసుదేవరెడ్డి
- ప్రభుత్వ అధీనంలోనే మద్యం దుకాణాల నిర్వహణ
- దశలవారీ మద్యం నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- కుట్రతోనే కొన్ని వర్గాలు, పత్రికల దుష్ప్రచారం
- బేవరేజస్ కార్పొరేషన్ స్పష్టీకరణ

రాజధాని వార్తలు, అమరావతి:: రాష్ట్రంలో మద్యం దుకాణాల నిర్వహణను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ స్పష్టం చేసింది. దశలవారీగా మద్యం నియంత్రణకు కట్టుబడే ప్రభుత్వం మద్యం దుకాణాల నిర్వహణను ప్రైవేటు వ్యక్తుల నుంచి తొలగించిన విషయాన్ని గుర్తు చేసింది. ప్రభుత్వ నిర్వహణలో మద్యం దుకాణాలు ఉండటం ద్వారానే దశలవారీ మద్యం నియంత్రణ సాధించగలమన్నది ప్రభుత్వ విధాన నిరయమని పునరుదాటించింది.

రాష్ట్రంలో మద్యం దుకాణాలను తిరిగి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని ప్రభుత్వం యోచిస్తోందంటూ ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో ప్రచురించిన కథనాలు పూర్తిగా అవాస్తవమని బేవరేజస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి శనివారం స్పష్టం చేశారు. సెబీలో నమోదు చేసుకుని నిబంధనల మేరకే బాండ్ల జారీకి బేవరేజస్ కార్పొరేషన్ సన్నద్ధమవుతున్న తరుణంలో సంస్థ ఆర్థిక అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకే ఈ విధంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దశలవారీగా మద్యం నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. ఆ చర్యలు ఇలా..

ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉంటే అనర్థాలే

మద్యం దుకాణాలు ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉంటే అనేక అనర్థాలకు దారి తీస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా వేళాపాళా లేకుండా మద్యం.

మిగతా 2లో

రాజధాని వార్తలు

పార్లమెంట్ - అన్‌పార్లమెంట్

నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. పదేళ్ల క్రిందట (2012 సెప్టెంబరు 7) గణాంకాల ప్రకారం పార్లమెంటు సమావేశాల కోసం నిమిషానికి అక్షరాల 2.5 లక్షల రూపాయల ఖర్చు పెడుతున్నారని తెలుస్తోంది. ఇదివరలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలేదని, అవినీతి, అక్రమాలను నిరోధించడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందేవారు. అయితే గత రెండు పార్లమెంటు ఎన్నికల తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎటువంటి దుందుడుకు నిర్ణయాలతో తమ బ్రతుకులతో ఆడుకుంటుందోనని దేశవాసులంతా తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఎన్నడూ లేనంతగా నిరుపేదలు, నిరుద్యోగం పెరగడం అడ్డు -అదుపు లేకుండా రూపాయి పతనం చెందడం ఎంతటి సంక్షోభానికి తెరలేపుతుందోనని దేశవాసులంతా గుండెలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటున్నారు. ఇలాంటి సమయంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు భరోసా కల్పించేలా పార్లమెంటులో తమ వాణిని విన్పించాల్సి ఉంటుంది. అయితే మూడు రోజుల క్రిందట కేంద్రం విడుదల చేసిన అన్‌పార్లమెంటరీ పదాల చిట్టా అసలు సమస్యలపై చర్చలు జరగకుండా తప్పుదోవ పట్టిస్తుందనడంలో సందేహం లేదు.

కోవిడ్ స్ప్రెడర్ (కోవిడ్ వ్యాప్తికారుడు), స్నూప్ గేట్ (నక్కజిత్తులకు ద్వారం), అషేమ్డ్ (సిగ్గుపడకపోవడం), బిట్రేయ్డ్ (ద్రోహబుద్ధి), హిపోక్రసీ (కపటత్వం), ఇన్ కంపీటెంట్ (అసమర్థుడు), అనార్కిస్ట్ (అరాచకత్వం), బ్లడ్‌షెడ్ (రక్తపాతం), బ్లడీ(రక్తసిక్తమైన), అబ్యూస్డ్ (నిందించడం), చీటెడ్ (మోసగాడు), చైల్డిష్ నెస్ (పిల్లతనం), కరప్ట్ (లంచగొండి), కొవర్డ్ (పిరికిపంద), క్రిమినల్ (నేరస్తుడు), క్రొకొడైల్ టియర్స్ (మొసలికన్నీరు), డిస్ గ్రేస్ (నిందలు), డాంకీ (గాడిద), ఐవాష్ (కంటితుడుపు), ఫడ్జ్ (అబద్దాల కోరు), హూలింగనిజమ్ (పోకిరీతత్వం), మిస్ లీడ్ (తప్పుదోవపట్టించడం), లై (అబద్ధం), అన్ ట్రూ (అవాస్తవం), లాలిపాప్ (పిల్లలు చప్పరించే బిళ్ల), ఫూలిష్ (బుద్ధిహీనత), సెక్సువల్ హరాస్‌మెంట్ (లైంగిక వేధింపులు), వంటి పదాలను అన్ పార్లమెంటరీ పదాల జాబితాలో చేర్చారు.

హిందీ పదాలైన జుమ్లా జీవి (ఉత్తుత్తి మాటల వాడు), బాల్ బుద్ధి(చిన్నపిల్లల తత్వం), డ్రామా, తానాషా, తాన్ షాహి, జై చంద్, వినాష్ పురుష్ (వినాశకారి), ఖలిస్థాన్, ఖూన్ సే ఖేతి(రక్త క్షేత్రం), దోహ్రా చరిత్ర, నికమ్మ (పనికిరానివవాడు), నౌటంకీ (వేశాలువేసేవాడు), దిండోరా పీట్నా (ఏడుపు), బెహ్రీ సర్కార్, (చెవిటి ప్రభుత్వం), గద్దార్ (దేశద్రోహి), గిర్ గిట్ (ఊసరవెల్లి), ఘడియాలి ఆన్సూ, అప్‌మాన్ (అవమానం), అసత్య, (అబద్ధికుడు), అహంకార, కాలా దిన్, కాల బజారి(నల్లబజారునడిపేవాడు), ఖరీద్ ఫరోక్త్ (వర్తకం), దంగా (దౌర్జన్యం), దాదాగిరి, బేచార (సానుభూతి), విశ్వాస్ ఘాత్, సంవేదన్ హీన్ (మొరటు), చెంచా, చెంచాగిరి వంటి పదాలను ఇకపై పార్లమెంట్‌లో వాడకుండా నిషేధించారు.

ఎవరైన ఓ సభ్యుడు నిషేధించిన ఈ కొత్త పదాలను సభలో ప్రయోగిస్తే రాజ్యాంగంలోని ఆర్టికల్ 105(2) ప్రకారం ఏ కోర్టు సభ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేవు కాని, లోక్‌సభ విధివిధానాలు, ప్రవర్తనా నియమావళి 380 (ఎక్స్‌పంక్షన్) ప్రకారం పరువు నష్టం లేదా అసభ్య పదాలు లేదా అన్‌పార్లమెంటరీ వర్డ్స్‌ను సభలో సభ్యుడు వ్యక్తీకరించడాని స్పీకర్ అభిప్రాయపడితే తన విచక్షణాధికారాన్ని ఉపయోగించి ఈ పదాలను సభ రికార్డ్స్ నుండి తొలగిస్తారు. ఈ పదాలను వాడిన సభ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అధికారం లోక్ సభ, రాజ్యసభ అధిపతులకు మాత్రమే ఉంది. కేంద్రం అన్‌పార్లమెంటరీ పదాల పేరుతో గొంతును నొక్కే ప్రయత్నం చేస్తోందని విపక్షాలు మండిపడటం సహజమే. అసలు రాజకీయాలు చెంచాగిరి, గులాంగిరి, అవినీతి, అక్రమాలు, దౌర్జన్యం, అసత్యాలు, ఊసరవెల్లి తత్వం లేకుండా ఉంటాయా ? నేరసామ్రాజ్య నేతలంతా ఉభయసభల్లో దర్శనమిస్తుంటే అరాచకత్వం,పోకిరీతనం కాకుండా హుందా రాజకీయాలు ఉంటాయా ? అంతెందుకు యూపీఏ ప్రభుత్వాన్ని పై పదాలతోనే అప్పటి బీజేపీ పార్టీ ఎంతగా ఇరుకున పెట్టిందో ఒక్కసారి పార్లమెంటు పాత వీడియోలు చూస్తే తెలుస్తుంది. ప్రజాసమస్యలను పట్టించుకోని ప్రభుత్వం, ఉద్దేశపూర్వకంగా నియంతృత్వానికి స్వాగతం పలుకుతూ పై పదాలను నిషేధించి తన తప్పులను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తుందనడంలో సందేహం లేదు.

ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జగదీప్ ధన్‌కర్

1వ పేజీ తరువాయి

నుంచి పార్లమెంటు సభ్యుడిగా (ఎంపీ) ఎన్నికైన తర్వాత ఆయన ప్రజా జీవితంలోకి ప్రవేశించారు. ఆ తర్వాత 1990లో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. 1993లో అజ్మీర్ జిల్లాలోని కిషన్‌గఢ్ నియోజకవర్గం నుంచి రాజస్థాన్ అసెంబ్లీకి ధన్‌ఖర్ ఎన్నికయ్యారు.

ప్రజల గవర్నర్‌గా జగదీప్ ధన్‌కర్ ఆ తరువాత, జూలై 2019లో, జగదీప్ ధన్‌కర్ పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులయ్యారు. గవర్నర్‌గా ఉన్న సమయంలో అనేకమార్లు నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి కష్టనష్టాలను తెలుసుకున్నారు దీంతో ఆయనను ప్రజల గవర్నర్ అంటూ నడ్డా కొనియాడారు. దేశ తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్ వేయడానికి జూలై 19 చివరి తేదీ కాగ, ఒకటి కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉంటే, ఉపరాష్ట్రపతి పదవికి ఆగస్టు 6న ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఫలితాలు కూడా ప్రకటిస్తారు.

మద్యం దుకాణాలను ప్రైవేటుపరం చేసే ఉద్దేశమే లేదు

1వ పేజీ తరువాయి

దుకాణాలను నిర్వహిస్తారు. ఈ విషయాన్ని గుర్తించే ప్రభుత్వం 2019 అక్టోబరు 1 నుంచి మద్యం దుకాణాలను అధీనంలోకి తీసుకుంది.

● మద్యం నియంత్రణ చర్యల్లో భాగంగా అప్పటివరకు ఉన్న 4,380 మద్యం దుకాణాలను 2,934 దుకాణాలకు తగ్గించింది.

● మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ ఈ ఏడాది సెబీలో నమోదు చేసుకుని డిబెంచర్లు జారీ చేసింది. సెబీ నిబంధనల మేరకు పారదర్శకంగా ఆర్థిక వ్యవహారాలను నిర్వహిస్తోంది. ఆర్థిక నిపుణుల సూచనలతో పూర్తి ఆర్థిక క్రమశిక్షణతో బేవరేజస్ కార్పొరేషన్ లావాదేవీలు నిర్వహిస్తోంది.

● ఇటీవల కొన్ని వర్గాలు, పత్రికలు ప్రభుత్వ పనితీరుపై పనిగట్టుకుని దుష్ప్రచారం సాగిస్తున్నాయి. అందులో భాగంగానే రాష్ట్రంలో విక్రయిస్తున్న మద్యంలో విష పదార్థాల అవశేషాలు ఉన్నాయనే అసత్య ప్రచారాన్ని పదే పదే చేస్తున్నాయి. అందుకోసమే చెన్నైలోని ఎస్‌జీఎస్ ల్యాబొరేటరీలో కొన్ని తప్పుడు పరీక్షలు చేయించి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయి.

● కానీ రాష్ట్రంలో విక్రయిస్తున్న మద్యంలో ప్రమాదకర అవశేషాలు ఉన్నట్టు తొమ నివేదిక ఇవ్వలేదని ఎస్‌జీఎస్ ల్యాబొరేటరీ స్పష్టం చేసింది. కేవలం బేవరేజస్ కార్పొరేషన్ బాండ్లు జారీ చేస్తున్న తరుణంలో ఆర్థిక అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకే ఈ విధమైన దుష్ప్రచారం చేస్తున్నారు.

● అదే రీతిలో ప్రభుత్వం మద్యం దుకాణాల నిర్వహణను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించనుందని తొజాగా అసత్య ప్రచారాన్ని తెరపైకి తెచ్చి తప్పుడు ఊహాగానాలను వ్యాప్తిలోకి తెచ్చారు. ఇది శోచనీయం.

బూస్టర్ డోస్ తప్పనిసరి

మహారాణిపేట(విశాఖ దక్షిణ): కరోనా బూస్టర్ డోస్ అమలుకు అధికార యంత్రాంగం శుక్రవారం శ్రీకారం చుట్టింది. విశాఖ జిల్లాలోని కేజీహెచ్, ప్రభుత్వ ఆస్పత్రులు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్‌ను ప్రారంభించింది. ఇప్పటి వరకు ఒకటి, రెండు డోస్‌లు వేసుకున్న అందరికీ దీనిని వేసేందుకు ప్రణాళిక రూపొందించారు. మొత్తం 14,57,463 మందికి బూస్టర్ డోస్ ఇవ్వాలని లక్ష్యంగా నిరయించారు. అందులో 18 నుంచి 44 ఏళ్ల వయసున్న 9,02,463 మంది, 45 నుంచి 59 ఏళ్ల లోపు 5,60,340 మంది ఉన్నారు. ఇప్పటి వరకు 5,340 మందికి బూస్టర్ డోస్ వేశారు. ఈ నెల 15 నుంచి రెండున్నర నెలల పాటు(సెప్టెంబర్ 30 వరకు) వ్యాక్సిన్ వేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ సమయం లోగా ప్రతి ఒక్కరూ బూస్టర్ డోస్ వేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తొలి రోజు 800 మందికి బూస్టర్ డోస్ వేసినట్లు ఆమె చెప్పారు.

ఫస్ట్, సెకండ్ డోస్‌లు పూర్తయిన వారు..

విశాఖ జిల్లాలో మొత్తం 20,85,216 మందికి కరోనా మొదటి డోస్.. 21,81,642 మందికి రెండో డోస్ టీకాలు వేశారు. మొదటి డోస్‌లో 115.5 శాతం మంది, రెండో డోస్‌లో 104.60 శాతం మంది ఉన్నారు. హెల్త్‌కేర్ వర్కర్స్, ఫ్రంట్ లైన్ వర్కర్స్, 18 నుంచి 44 ఏళ్ల వయస్సు గల వారు, 45 నుంచి 59 ఏళ్ల వయస్సు గలవారు, 60 ఏళ్లు దాటిన వారు, 12 నుంచి 14 ఏళ్ల లోపు వారు, 15 నుంచి 18 ఏళ్ల లోపు వారు తప్పనిసరిగా బూస్టర్ డోస్ వేయించుకోవాలని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు.

బూస్టర్ డోస్ తప్పనిసరి

జిల్లాలోని కేజీహెచ్‌తోపాటు 63 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఒక ఏరియా ఆస్పత్రి, గోపాలపట్నం, పెందుర్తి, భీమిలి ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో బూస్టర్ డోస్ వేస్తున్నారు. మొదటి, రెండో డోస్‌లు వేసుకున్న ప్రతి ఒక్కరూ నిరీ త కాలంలో ఆధార్ కార్డు ద్వారా నమోదు చేసుకొని బూస్టర్ డోస్ వేయించుకోవాలి.

విజయవాడ చిన్నారికి మంకీపాక్స్ నెగిటివ్‌గా నిర్ధారణ

రాజధాని వార్తలు, విజయవాడ: నగరంలోని పాత ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారికి మంకీపాక్స్ నెగిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. చిన్నారి నమూనాలను విమానంలో పుణెలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపించామని అందులో నెగిటివ్‌గా వచ్చినట్లు ఏపీ ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె. నివాస్ వెల్లడించారు. చిన్నారికి వచ్చిన దద్దుర్లు మంకీపాక్స్ కాదని నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. ఆందోళన చెందాఅవసరం ఏమీ లేదని, ఏపీలో మంకీపాక్స్ పాజిటివ్ కేసులేవీ లేవని తెలిపారు.

సాధారణంగా ఈ మంకీపాక్స్ అనేది స్మాల్ పాక్స్ కుటుంబానికి చెందిన అంటువ్యాదే అంటున్నారు నిపుణులు. ఈ వ్యాధి జంతువుల నుంచి మానవులకు సోకుతుందని.. ముఖ్యంగా ఎలుకలు, చుంచులు, ఉడతలు వంటి జీవుల కారణంగా ఈ వ్యాధి వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా జరిపిన పరిశోధనల్లో కొన్ని ప్రాంతాల్లో మంకీపాక్స్ అధికంగా వ్యాప్తి చెందడానికి శృంగారమే ప్రధాన కారణమని డబ్ల్యూహెచ్ఓ సూచిస్తోంది. స్మాల్ పాక్స్ లాంటి లక్షణాలే ఉన్నా ఇది చాలా ప్రమాదకరం అంటున్నారు వైద్య నిపుణులు. మంకీపాక్స్ కు గురైన వ్యక్తి.. జ్వరం, తలనొప్పి, వాపు, నడుమునొప్పి, కండరాల నొప్పి, నీరసం వంటి లక్షణాలతో ఉంటారు. ముఖం, చేతులు, కాళ్లపై దద్దుర్లు, బొబ్బలు ఏర్పడి.. రోగి తీవ్ర ఇబ్బందులు పడతారు. అయితే ఈ వ్యాధి సోకిన వారిలో చాలా వరకు కోలుకుంటారు. తుంపర్ల ద్వారా, లేదా వ్యాధి సోకిన వ్యక్తికి అతి దగ్గరం ఉండటం వల్ల ఇది ఇతరులకు వ్యాపించే అవకాశముంది. అయితే శరీరంలోకి పూర్తిగా వ్యాప్తి చెందడానికి సాధారణంగా 6 నుంచి 13 రోజులు పడుతుంది. ఒక్కోసారి 5 నుంచి 21 రోజుల సమయం కూడా పడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ వైరస్‌ను 1958లో మొదటిసారిగా కోతుల్లో గుర్తించారు. అందుకే మంకీపాక్స్ అని పేరుపెట్టారు. ఆ తర్వాత 1970ల్లో తొలిసారి మనుషుల్లో ఇది బయటపడింది. సాధారణంగా ఎలుకలు, చుంచు, ఉడతల నుంచి ఈ వ్యాధి అధికంగా వ్యాపిస్తున్నట్లు పరిశోధనలు చెబుతున్నాయి.

కేంద్రం విభజన చట్టంలోని అంశాలను నెరవేర్చాలి: విజయసాయిరెడ్డి

రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి వైఎస్సార్‌సీపీ ఎంపీలు హాజరయ్యారు.

కాగా, అఖిలపక్ష సమావేశం ముగిసిన అనంతరం వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. "రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలను కేంద్ర ప్రభుత్వం ద ృష్టి కి తీసుకువెళ్లాము. గత మూడు దశబ్దాలలో రాని వరదలు ఇప్పుడు వచ్చాయి. వరద ముంపు జిల్లాలకు కేంద్రం నష్ట పరిహారం ఇవ్వాలి. దీనిపై పార్లమెంట్‌లో చర్చించాలి.

ఏపీ విభజన చట్టంలోని అన్ని అంశాలు నెరవేర్చాలి. విశాఖ రైల్వే జోన్‌పై కాలయాపన ఎందుకు చేస్తున్నారు. విశాఖ రైల్వే జోన్ సాధనకు క ృషి చేస్తాము. భోగాపురం విమానాశ్రయం అనుమతులు, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి. ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలి. జీఎస్టీ నష్టపరిహారం కాల పరిమితి మరో అయిదేళ్లు పెంచాలి" అని కోరినట్టు తెలిపారు.

మంగళగిరి పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఆదివారం మహిళా భక్తులు సారె ను సమర్పించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలియ బహుత్తమ సంఘం ప్రతినిధులు, భక్త బృందం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వరదల వెనుకు చైనా హస్తం ?

హైదరాబాద్ :మనదేశంలో ఆకస్మిక వరదల వెనక విదేశీ కుట్ర ఉన్నాయన్న అనుమానాన్ని తెలంగాణ సీఎం కేసీఆర్ వ్యక్తం చేశారు. అందుకే తరచూ క్లౌడ్ బరస్టులు సంభవిస్తున్నాయన్నారు. భద్రాచలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన విదేశీ కుట్రల వల్లే తరచూ క్లౌడ్ బరస్టులు సంభవిస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశమంతటా కుండపోత వానలు పడుతున్నాయి. ఎప్పుడూ లేనంతా వరదలను ముంచెత్తుతున్నాయి. నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. జలాశయాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఆదివారం ఉదయం భద్రాచలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన తెలంగాణ సీఎం కేసీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాశంగా మారాయి.

'కడెం ప్రాజెక్టుకు చరిత్రలో ఎప్పుడూ లేనంత వరద వచ్చింది. ఫొటోలు, వీడియోలు చూస్తుంటే మొత్తం అంతా నీళ్లు ఉండి..డ్యామ్ చిన్న గీతలా కనిపిస్తోంది. అదృష్టం వల్ల కడెం ప్రాజెక్టు దక్కింది. క్లౌడ్ బరస్ట్ అనేది ఓ కొత్త పద్ధతి వచ్చింది. దీని మీద కుట్రలు ఉన్నాయని అంటున్నారు. ఇది ఎంత వరకు కరెక్టో తెలియదు. గతంలో ఒసారి లద్దాఖ్‌లోని లేహ్, ఆ తర్వాత ఉత్తరఖండ్‌లో చేశారు. ఇప్పుడు గోదావరి పరిహవాక ప్రాంతాల్లో కూడా చేస్తున్నారని సమాచారం వచ్చిందన్నారు.వాతావరణంలో సంభవించే మార్పుల వల్ల ఇలాంటి ఉత్పాలు సంభిస్తాయి కాబట్టి.. అలాంటి సమయంలో ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంటుంది.' అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

క్లౌడ్ బరస్ట్ అంటే ఏంటి?

ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లుగా ఒక ప్రాంతంలో ఆకస్మికంగా భారీ వర్షాలు కురిసి, వరదలు ముంచెత్తడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. తక్కువ సమయంలోనే ఊహించని స్థాయిలో వాన కురుస్తుంది. పెద్ద ఎత్తున వరద ముంచెత్తుతుంది. వాగులు, వంకలు పొంగిపొర్లుతాయి. చుట్టు పక్కల ప్రాంతాలన్నీ నీట మునిగిపోతాయి. భారత వాతావరణ శాఖ నిర్వచనం ప్రకారం 20 నుంచి 30 కి.మీ. పరిధిలో ఒక గంటలో 10 సెం.మీ లేదా అంతకన్నా ఎక్కువ వర్షం కురిస్తే.. దానిని మేఘాల విస్ఫోటనం లేదా క్లౌడ్ బరస్ట్ అని పిలుస్తారు. ఒక్కోసారి ఒకే ప్రాంతంలో ఒకటి కన్నా.. ఎక్కువ సార్లు కూడా క్లౌడ్ బరస్ట్ సంభవించవచ్చు. అలాంటప్పుడు ఊహకందని విధంగా నష్టం వాటిల్లుతుంది. సాధారణంగా పర్వత ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్‌లు ఎక్కువగా సంభవిస్తాయి. కొండలపై ఏర్పడిన మేఘాలు అధిక తేమను కలిగి తక్కువ సమయంలో భారీ వర్షాన్ని కురిపిస్తాయి. ఐతే మనదేశంలో తరచూ ఇలాంటివి విపత్తులు ఎక్కువగా జరుగుతుండడంతో.. వీటి వెనక విదేశీ కుట్ర ఉందేమోనని సీఎం కేసీఆర్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

చైనా గతంలో పలుమార్లు వర్షాలను కంట్రోల్ చేసే టెక్నాలజీ ఉపయోగించింది. తమకు కావాలనుకున్నప్పుడు వర్షాలను కురిపించడం, వద్దనుకున్నప్పుడు ఆగిపోయేలా చేయడంలో డ్రాగన్ కంట్రీకి అనుభవముంది. 2008లో చైనా రాజధాని బీజింగ్‌లోనే ఒలింపిక్ క్రీడలు జరిగాయి. ఒలిపింక్ గేమ్స్ అంటే ఆశామాషీ కాదు..ప్రపంచంలోనే అతి పెద్ద క్రీడా సంగ్రామం. అలాంటి మల్టీ స్పోర్ట్ ఈవెంట్ జరుగుతున్న సమయంలో వర్షం కురిస్తే.. పోటీలకు ఆటంకం ఎదురవుతుంది. అందుకే చైనా వెదర్ మాడిఫికేషన్ టెక్నిక్స్‌ని ఉపయోగించి వర్షం పడకుండా చేసింది. ఏదేని స్పోర్ట్స్ ఈవెంట్ జరుగుతున్నప్పుడు వర్షం పడే సూచనలు కనిపిస్తే.. ఆరోజున పడకుండా ఉండేందుకు.. ముందురోజుల్లోనే పడేలా చేస్తారు. మేఘాలన్నింటినీ వర్షింపజేసి.. ఆకాశాన్ని క్లియర్ చేస్తారు. అప్పుడు ఆ యా కార్యక్రమాలన్నీ సజావుగా జరుగుతాయి. 2008లో ఈ టెక్నాలజీనే ఉపయోగించింది చైనా. ఉప్పు, ఖనిజాలను నింపిన బుల్లెట్లను ఆకాశంలోని మేఘాలపైకి షూట్ చేసి కృత్రిమ వర్షాన్ని కురిపించింది.

1967లో వియత్నాం యుద్ధం సమయంలోనూ అమెరికా కూడా 'ది ఆపరేషన్ పొపియే' పేరుతో క్లౌడ్ బరస్ట్ చేసి.. వియత్నాంను దెబ్బకొట్టిందని పలువురు చరిత్రకారులు చెబుతున్నారు. అమెరికా మిలటరీ.. సిల్వర్ అయెడైడ్ బుల్లెట్లను మేఘాలపైకి ప్రయోగించి చూసి తద్వారా వాటిని చల్లబరిచి కుండపోత వానలు కురిపించారట. హోచిమిన్ నగరంపై కూడా భారీ వర్షాలు కురిపించి, ప్రతికూల వాతావరణ పరిస్థితులను కల్పించారట. ఆకస్మిక వర్షాలు, వరదలు, కొండచరియలతో వియత్నాం సైనికులు అమెరికాను ఎదుర్కోలేకపోయారట. రోడ్లు తెగిపోవడం, కాలనీలన్నీ నీట మునగడంతో ఆ నగరం ఆయుధ సామాగ్రితో ముందుకు వెళ్లలేకపోయారు. క్లౌడ్ బరస్ట్ వల్లే వియత్నాంపై అమెరికా పైచేయి సాధించిందని చరిత్ర చెబుతోంది.

వేసవిలో 50 డిగ్రీల ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు దుబాయ్‌లో కూడా కృత్రిమ వర్షం కురిపించారు. ఇందుకు క్లౌడ్ సీడింగ్ టెక్నాలజీని ఉపయోగించారు. ఈ పద్ధతిలో ముందుగా సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయెడైడ్, డ్రై ఐస్ వంటి రసాయనాలను విమానాలు, హెలికాప్టర్లతో తీసుకెళ్లి ఆకాశంలో చల్లుతారు. ఇవి గాల్లో ఉన్న తేమను ఒక దగ్గరకు ఆకర్షిస్తాయి. నీట కణాలన్నీ ఒకే దగ్గరికి రావడంతో.. పెద్ద పెద్ద క్యుములో నింబస్ మేఘాలు ఏర్పడతాయి. ఆ మేఘాలను ఎలక్ట్రిసిటీతో చార్జ్ చేసి వర్షం కురిపిస్తారు. ఈ పద్ధతిలో వర్షం కురిపించేందుకు అరగంట నుంచి గంట సమయం మాత్రమే పడుతుంది.

మనదేశంలో 1970 నుంచి 2016 వరకు దాదాపు 30కి పైగా క్లౌడ్ బరస్ట్ ఘటనలు జరిగాయి. ఇవన్నీ హిమాలయ ప్రాంతంలోనే చోటుచేసుకున్నాయి. జమ్మూకాశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల్లో క్లౌబ్ బరస్ట్‌ల వల్ల కుండపోత వర్షాలు పడి.. వరదలు ముంచెత్తాయి. 2013లో ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్ వల్ల కేదార్‌నాథ్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. 5వేల మందికిపైగా మరణించారు. అసోంలో ప్రతి ఏటా వందలాది మంది వర్షాలు, వరదల వల్ల మరణిస్తున్నారు. క్లౌడ్ బరస్ట్‌లు ఎక్కువగా ఇండియా, చైనా సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతుండడంతో.. దీని వెనక చైనా కుట్ర ఉందన్న అనుమానాలు కలుగుతున్నాయి. చైనా, భారత్ మధ్య చాలా ఏళ్లుగా సరిహద్దు గొడవలు ఉన్నాయి. అప్పుడప్పుడూ భారత సరిహద్దుల వెండి చైనా ఆర్మీ కవ్వింపులకు పాల్పడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనానే కుట్రపూరితంగా క్లౌడ్ బరస్ట్‌లను సృష్టించి, వర్షాలు, వరదలతో భారత్‌ను దెబ్బకొట్టేందుకు ప్రయత్నిస్తోందన్న అనుమానాలు కలుగుతున్నాయి.

వెంకయ్య నాయుడు కొత్త చిరునామా

రాజధాని వార్తలు, డెస్క్: ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడి అయిదు శతాబ్దాల రాజకీయ జీవితం. ఏబీవీపీ కార్యకర్తగా మొదలు పెట్టి బీజేపీ వంటి జాతీయ పార్టీ అధ్యక్షుడిగా,ఉప రాష్ట్రపతి వరకు ఆయన ప్రస్థానం సాగింది. వెంకయ్య ప్రసంగాలంటే సొంత పార్టీ వారే కాదు..ప్రతిపక్షాలు ఆసక్తిగా గమనిస్తారు. వెంకయ్య పంచ్‌లు.. ప్రాస.. వ్యాక్చాతుర్యంతో అందరిలోనూ మంచి గుర్తింపు పొందారు. అదే విధంగా నిబద్ధత కలిగిన పార్టీ కార్యకర్తగా ఒకే పార్టీలో తొలి నుంచి కొనసాగిన అరుదైన నేతగా నిలిచారు. ఇప్పటికీ రాజకీయంగా వెంకయ్య యాక్టివ్ గానే కనిపిస్తారు. ఉప రాష్ట్రపతిగా ,రాజ్యసభ ఛైర్మన్‌గా సభా నిర్వహణ..సభ్యుల నియంత్రణలో పూర్తి పట్టు ఉన్న నేత మరి కొద్ది రోజుల్లో మాజీ కాబోతున్నారు.

ఐదేళ్ల క్రితం అనూహ్య పరిస్థితుల్లో ఉప రాష్ట్రపతిగా నియమితులైన వెంకయ్య..నాడు రాజ్యసభలో బీజేపీ సంఖ్యా బలం తక్కువగా ఉండటం.. కీలక అంశాల కు ఆమోదం పొందటం అవసరం కావటంతో పాటుగా.. దక్షిణాదికి ప్రాధాన్యతలో భాగంగా.. పార్టీ సీనియర్ నేత వెంకయ్యకు అరుదైన పదవితో గుర్తింపు దక్కింది. రేపటి నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలే..ఈ ఉత్తమ పార్లమెంటేరియన్‌కు దాదాపుగా చివరి సమావేశాలు. సమావేశాల మధ్యలోనే ఆగస్టు 10వ తేదీతో రాజ్యసభ ఛైర్మన్ గా, ఉప రాష్ట్రపతిగా వెంకయ్య పదవీ కాలం ముగియనుంది. అనూహ్యంగా పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా ఉన్న ధండక్‌ను ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఖరారు చేసారు. దీంతో..ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో వెంకయ్య భవిష్యత్ రాజకీయ అడుగుల పైన చర్చ మొదలైంది. మోడీ ప్రభుత్వంలో ఆయన పట్టణాభివృద్ధి,

గృహనిర్మాణం, పేదరిక నిర్మూలన, పార్లమెంటరీ వ్యవహారాలు, సమాచార ప్రసారాలు తదితర శాఖలను నిర్వహించారు.

రాజ్యంగ పదవిలో ఉండటంతో ఆయన రాజకీయ ప్రసంగాలకు బ్రేక్ పడింది. ఉప రాష్ట్రపతి పదవి నిర్వహించిన తరువాత రాజకీయంగా తిరిగి యాక్టివ్ అయిన నేతలు ఎవరూ ఇప్పటి వరకు కనిపించలేదు. కానీ, వెంకయ్యకు రాజకీయంగా ఉండే ఆసక్తితో ఆయన తన పదవీ విరమణ చేసిన తరువాత ఏం చేస్తారనేది ఆసక్తికరంగా మారుతోంది. రాష్ట్రపతి పదవికోసం ముర్మును ఎంపిక చేసారు. ఇక, ఉన్నత పదవులు వెంకయ్యకు దక్కేవి ఏవీ లేవనే చెప్పాలి. ఈ పరిస్థితుల్లో వెంకయ్య రాజకీయాలకు ఇక దూరం కావాల్సిందేనా అనేది తెలుగు పొలిటికల్ సర్కిల్స్ లో చర్చకు కారణమవుతోంది. అయితే, ఇప్పటికే ఆయన కుటుంబం స్వర్ణ భారత్ ట్రస్టు ద్వారా సేవా రంగంలో ఉండటంతో..ఆయన సైతం అదే బాటలో ముందుకు వ

ప్రతిష్టాత్మకంగా రొట్టెల పండగ

- ఎక్కడా లోపాలు లేకుండా చేద్దాం
- అందరి సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు
- అవకాశాన్ని బట్టి ముఖ్యమంత్రిని కూడా తీసుకొచ్చేందుకు ప్రయత్నం
- మంత్రి కాకాణి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్ చక్రధర్‌బాబు,ఎస్పీ విజయారావు

రాజధాని వార్తలు, : నెల్లూరు ఆగస్టు 9 నుంచి నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ విజయారావు, కమిషనర్ జాహ్నవి, మేయర్ స్రవంతితో కలిసి వివిధ శాఖలతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండేళ్లుగా కరోనా కారణంగా రొట్టెల పండగను నిర్వహించ లేకపోయామన్నారు. ఈ ఏడాది రొట్టెల పండగను ప్రతిష్టాత్మకంగా చేయాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికార యంత్రాంగాన్ని భాగస్వాములను చేద్దామన్నారు. ఈ ఏడాది భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందున ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు పోవాలన్నారు.

గత అనుభవాలు, లోపాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా వైద్యం, మంచి నీరు, టాయిలెట్స్, విద్యుత్, పారిశుధ్యం, పోలీసులు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేసుకుని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ దఫా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతో ప్రఖ్యాతి పొందిన ఈ రొట్టెల పండగను అందరం గర్వించేలా చేసుకుందామన్నారు. రెండేళ్ల తర్వాత నిర్వహించే ఈ పండగకు గతంలో కంటే లక్షల సంఖ్యలో అధికంగా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ పండగలో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొంటారని, అందుకు తగినట్లు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బడ్జెట్ విషయంలో రాజీలేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతున్నారని, ముస్లిం మతపెద్దల సూచనల మేరకు రొట్టెల పండగ పూర్తి చేసుకున్న తర్వాత చేస్తామన్నారు. కలెక్టర్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు ముందుగా సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఏర్పాట్లలో ఎక్కడా ఎటువంటి చిన్న పొరపాటు, లోపాలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా, ఇతర దేశాల నుంచి కూడా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, అటువంటి వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు.

పండగ ముందు నుంచి ముగిసే వరకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటూ నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. ఎస్పీ విజయారావు మాట్లాడుతూ పోలీసు శాఖ నుంచి ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఈ పండగను గతంలో నిర్వహించిన అనుభవం ఉన్న అధికారులను కూడా ఉన్నతాధికారుల అనుమతితో ఇక్కడకు తీసుకువస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, సీసీ కెమరాలు ఏర్పాటు, పార్కింగ్, శాంతిభద్రతలకు ఎక్కడా విఘాతం కలుగకుండా ఉండే అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ఖలీల్‌అహ్మద్, పలువురు మతపెద్దలు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను వెంటనే లబ్దిదారులకు అందజేయాలి

రాజధాని వార్తలు, అమరావతి:

- టిడ్కో గృహాలను వెంటనే లబ్దిదారులకు అందజేయాలి
- నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయము డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్ నందు మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గంజి చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
- పట్టణం లో పడకేసిన పారిశుధ్యం, మంచినీటి సరఫరా సరిలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు,పట్టించుకోని ఆళ్ల రామకృష్ణారెడ్డి, పాలకులను అంటి పెట్టుకుని కొంతమంది అధికారులు బిజీ
- పేదలకు అన్న కాంటీన్ ద్వారా నారా లోకేష్ గారి సహకారం తో 2/ రూపాయలకే భోజనం అందజేస్తుంటే, 60 మంది కి పైగా టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య
- వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకుని ప్రజారోగ్యం దృష్ట్యా పట్టణంలో పారిశుధ్యం పై పాలకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- మూడేళ్ళ వైసీపీ పాలనలో పట్టణం లో ఒక్క సీసీ రోడ్డు నిర్మాణం చేయలేని అసమర్ధ ప్రభుత్వం
- గౌతమబుద్ధ రోడ్డు విస్తరణ నిధులు పై శ్వేత పత్రం విడుదల చేయాలి
- అలాగే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని పార్టీ కుటుంబ సభ్యులకు తెలియజేశారు

ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి తమ్మిశెట్టి జానకి దేవి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, గుంటూరు పార్లమెంట్ టీడీపీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు అవ్వారు కృష్ణ రావు,గుంటూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ ఫిరోజ్,గుంటూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వాకా మంగారావు, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిడ్ల సత్యానందం, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు పేరం ఏడుకొండలు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు మాజేటి గోపాలకృష్ణ శ్రేష్ఠి, పట్టణ టిఎన్టియుసి అధ్యక్షులు గోసాల రాఘవ,పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని,పట్టణ కమిటీ సభ్యులు కొదమల సైమన్,ముశం రవి కుమార్, నక్క రాజశేఖర్, నల్లగొండ పరమేశ్వరరావు, సైనాధం శ్రీనివాసరావు, భైరబోయిన శ్రీనివాస్, నియోజకవర్గ బీసీ సెల్ మీడియా కో ఆర్డినేటర్ బుదాటి శ్రీను,నియోజకవర్గ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ నాగుల్ మీరా, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ మీడియా కో ఆర్డినేటర్ మాతంగి స్టాన్లీ, నియోజకవర్గ TNSF ప్రధాన కార్యదర్శి నల్లగొర్ల సుధాకర్,పట్టణ టిడిపి వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు రాయపాటి విజయ్, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగయ్య, పట్టణ బీసీ సెల్ కమిటీ సభ్యులు రుద్రు మురళీ, తుపాకుల పురుషోత్తం, కలవకొల్లు వీరరాఘవులు,పట్టణ యస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింహాద్రి రామారావు,ప్రధాన కార్యదర్శి ఎడ్లూరి చిరంజీవి, కార్యదర్శి వనమా సురేష్,పట్టణ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మేడా పుల్లయ్య పట్టణ తెలుగుమహిళ ఉపాధ్యక్షురాలు కానూరి నాగలక్ష్మి, కార్యదర్శి లు కేశనం అరుణ కుమారి, సారమేకల మాధవి పట్టణ మైనార్టీ సెల్ కమిటీ సభ్యులు షేక్ షమీరా, షేక్ బాషా, షేక్ చిన నాగుల్, షేక్ బుడే, షేక్ దాదా, షేక్ నజీర్ అహ్మద్ పట్టణ తెలుగుయువత కార్యదర్శి గంట దుర్గా ప్రసాద్, , పొట్లబత్తిని లక్ష్మణ రావు, బట్టు చిదానంద శాస్త్రి, ఊట్ల శ్రీమన్నారాయణ,షేక్ హుస్సేన్,ఊట్ల కనక మల్లికార్జునరావు,మల్లూరి సోమయ్య,నల్లగొర్ల శివరామకృష్ణ,శంకరరావు పాగోలు, వింజమూరి చంద్రశేఖర్, యుద్ధం అప్పారావు,జొన్నిదుల వెంకట మాంజనేయులు,వంగరసదాశివరావు,తాడిబోయిన వెంకటేశరావు, తోట శివరామ్ ప్రసాద్ యాదవ్,జొన్నిదుల నాగ మల్లేశ్వరరావు, షేక్ అమీర్, రుబోయిన శివశంకర్, కుర్రా వెంకట నరసింహారావు, సారమేకల గంగాధర్,గంజి చంద్రశేఖర్, కోనూరి రాంబాబు,బాపనపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు

మంగళగిరి నియోజకవర్గ మహిళల ఉపాధి కోసం " స్త్రీ శక్తి"

రాజధాని వార్తలు: మంగళగిరి నియోజకవర్గ మహిళల జీవనోపాధి కోసం స్త్రీ శక్తి పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారు కుట్టు మిషన్ శిక్షణ బ్యూటీషియన్ కోర్సు లను ప్రారంభించిన విషయం విదితమే

కాగా రెండవరోజు మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయం డా %మీరా% భవన్ లో ఉదయం మరియు మధ్యాహ్నం రెండు షిఫ్ట్ లుగా శిక్షణ తరగతులు నిర్వహించారు

మొదటి బ్యాచ్... బ్యూటీషియన్ కోర్స్ లో 50 మంది మహిళలు, కుట్టుమిషన్ శిక్షణ లో 30 మంది మహిళలు శిక్షణ పొందనున్నారు

మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ పరీక్షలు నిర్వహించాలి

రాజధాని వార్తలు: మంగళగిరి మంగళగిరి పట్టణంలో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి ఈ నేపద్యంలో అధికారులు మహమ్మారి నియంత్రణకు చర్యలు చేపట్టినట్లు కనిపించడం లేదు ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ టెస్ట్ లు నిర్వహించడం లేదు. దీంతో వైరస్ లక్షణాలు ఉన్న వారు ఎయిమ్స్ ఎన్నారై ఆస్పత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాల్సి వస్తుంది. ఉన్నతాధికారులు స్పందించి మంగళగిరి జిజిహెచ్ లో కోవిడ్ టెస్ట్ లు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

70 నియోజకవర్గాల్లో టికెట్లు వారికే ఖరారు చేసిన చంద్రబాబు, లోకేష్?

రాజధాని వార్తలు: తెలుగుదేశం పార్టీకి 2024 ఎన్నికలు అత్యంత క్లిష్టమైనవి. ఒకవైపు అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఢీకొట్టాలి. అందుకు ఆర్థికబలం, అంగబలం ఉన్న అభ్యర్థులు కావాలి. మరోవైపు కేంద్రం నుంచి ఎటువంటి సహకారం అందడంలేదు. ఈసారి ఎన్నికల్లో సహకరించకపోయినా పర్వాలేదు.. తటస్థంగా ఉంటే చాలని చంద్రబాబు కోరుతున్నారు. ఇంకోవైపు జనసేనాని పవన్‌కల్యాణ్ తన మార్గాన్ని స్పష్టం చేస్తున్నారు. ప్రసంగాల్లో పొత్తుల గురించి మాట్లాడటంలేదు. జనసేనను గెలిపించాలని మాత్రమే ప్రజలను కోరుతున్నారు.

వరుసగా మూడుసార్లు ఓటమిపాలైనవారికి సీట్లు లేవు...

తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు ఓటమి పాలైనవారికి టికెట్లు లేవని ఖరాఖండిగా తేల్చేసింది. అందుకనుగుణంగా కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేసుకుంటూ వస్తోంది. యువతకు టికెట్లు ఇవ్వాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిరయించినట్లుగా టీడీపీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అందులో ఎక్కువ భాగం సీనియర్ నేతల వారసులకు కేటాయింపు,,

లోకేష్ సహకారం తో తోపుడుబండ్ల అందజేత

- మంగళగిరి పట్టణం లో చిరు వ్యాపారులకు నారా లోకేష్ సహకారం తో తోపుడుబండ్ల అందజేత

రాజధాని వార్తలు: మంగళగిరి పట్టణ పరిధిలోని 5,6,25,28,31 వార్డులకు చెందిన పలు చిరు వ్యాపారులకు నారా లోకేష్ గారి సహకారం తో మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్ లో పట్టణ పార్టీ నాయకులు తోపుడుబండ్లను అందజేశారు

5 వ వార్డుకు చెందిన అన్నం వీరాంజనేయులు , 6వ వార్డు కు చెందిన గుంటక గోవిందరావు ,25వ వార్డుకు చెందిన శీలం పద్మావతి , 28 వార్డుకు చెందిన తిరుమలపల్లి జ్ఞానయ్య , 31 వార్డుకు చెందిన ఊదర ప్రశాంతి లు తమకు వ్యాపారం చేసుకొనుటకు తోపుడు బండిని అందజేయవలసినదిగా నారా లోకేష్ గారికి అర్జీ రూపంలో విన్నవించుకోగా, వీరి జీవనోపాధి నిమిత్తం ఈరోజు వారికి తోపుడు బండ్ల ను టీడీపీ నాయకులచే అందజేయించిన నారా లోకేష్ గారు

చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేసిన వారిలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి,పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు , పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు , పట్టణ పార్టీ ప్రధాన షేక్ రియాజ్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి అబ్దుల్ మజీద్,రాష్ట్ర మహిళా కార్యదర్శి తమ్మిశెట్టి జానకి దేవి,టీడీపీ నాయకులు ఊట్ల శ్రీమన్నారాయణ, వాకా మంగారావు, బట్టు చిదానంద శాస్త్రి, దిడ్ల సత్యనందం,వాకా మాధవరావు,షేక్ సుభాని, పేరం ఏడుకొండలు, మాజేటి గోపాలకృష్ణ శ్రేష్ఠి,మల్లెల నాగయ్య, షేక్ హుస్సేన్, నాగుల్ మీరా, గోసాల రాఘవ,జొన్నిదుల రామాంజనేయులు, వింజమూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

నిరుద్యోగ సమస్యలు పరిస్కారం చేయకపోతే...

రాజధాని వార్తలు, మహానంది:

- నిరుద్యోగ సమస్యలు పరిస్కారం చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం --AIYF
- నిరుద్యోగుల కడుపు కొడుతున్న జగన్మోహన్ రెడ్డికి పుట్టగతులుండవ్

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించిన AIYF మహానంది కార్యదర్శిరవికుమార్ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించి అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలి భర్తీ చేయాలని ఈ రోజు మహానంది లో AIYF ఆధ్వర్యం లో గోడ పత్రికలు రిలీజ్ చేయడం జరిగిందని

ఈ సందర్భముగా AIYF మహానంది మండల కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు వైసిపి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి వాళ్ల ఓట్లతో అధికారం చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికీ అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్న కూడా ఎక్కడ కూడా ప్రభుత్వ ఉద్యోగాలు విడుదల చేసిన దాఖలాలు లేవని ఇప్పటికైనా సమయం వృధ చేయడం తప్ప నోటిఫికేషన్ ఇచ్చే పరిస్థితి కనిపించలేదని ప్రభుత్వం స్పందించి ఉద్యోగాలు భర్తీ చేయాలి అదేవిధంగా మెగా డిఎస్సి నిర్వహించాలి లేని పక్షంలో ప్రతి నిరుద్యోగికి 10వేల రూపాయలు నిరుద్యోగ భృతి అయినా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో AIYF మహానంది మండల నాయకులు, శంకర్, వెంకీ ,రాగూర్ ,మనోహర్, సునీల్,చిన్న, ఉదయ్, పాల్గొన్నారు.

పవన్ పిచ్చి స్టేట్‌మెంట్లు ఇస్తున్నాడు..

రాజధాని వార్తలు: గోదావరి: ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజుపై డిప్యూటీ సీఎం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొట్టు సత్యనారాయణ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. నిన్న(శనివారం) సోము వీర్రాజు దేవాదాయ, ధర్మాదాయ శాఖా గురించి, హిందూ దేవాలయాల గురించి మాట్లాడిన తీరు చూస్తుంటే ఆయనే అన్నింటికీ అధిపతి అని ఫీల్ అవుతున్నట్లు అనుకుంటున్నారా?.

హిందూ దేవాలయాల జోలికి వస్తే కబడ్దార్ అంటూ వ్యాఖ్యానించడం దేనికి సంకేతం?. టీడీపీ హయాంలో నిర్దాక్షిణ్యంగా దేవాలయాలను కూలగొడితే అప్పుడు ఏం చేశారు?. చట్టం, విధి విధానాలు గురించి తెలియకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదు. దిగజారిపోయి.. ఏ మాత్రం దేవాదాయ శాఖ గురించి అవగాహన లేకుండా సోము వీర్రాజు మాట్లాడుతున్నారు. మీ బీజేపీ మంత్రి హయాంలో 44 దేవాలయాలు కూలదోస్తే ఏమైనా మాట్లాడరా?. దేవాదాయ శాఖలో ఒక్క రూపాయి అవినీతి జరగకుండా కాపలా కాసున్నాము. దీనిపై సవాల్ చేస్తున్నాం కావాలంటే చూసుకోండి. దేవాలయాల ఆదాయం దేవాలయాల అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని చట్టంలో ఉంది. ప్రభుత్వం ఖజానా నుండి ప్రత్యేకంగా ఖర్చు చేయదని కూడా మీకు తెలియదా?. మీరు దేవుడ్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. నిబంధనలకు లోబడి మా ప్రభుత్వం పనిచేస్తుంది. నిబంధనలు అతిక్రమించి పనిచేస్తే చెప్పండి. సెక్షన్ 65/1,2,3, సెక్షన్ 70లను పరిశీలించండి.

రాష్ట్రానికి ఒక పార్టీ అధ్యక్షుడిగా మీరు ఉన్నప్పుడు అవగాహన లేకుండా ఎలా మాట్లాడుతున్నారు. బీజేపీకి దేశవ్యాప్తంగా దేవుడిని అడ్డపెట్టుకుని రాజకీయం చేయడం అలవాటైపోయింది.పవన్ కళ్యాణ్ ఆలోచన ఏంటో, ఆయన గమ్యం ఏంటో.. ఆయనకి కూడా తెలియదు. పవన్‌కు తెలిసింది ఒక్కటే.. పై నుండి వచ్చిన సూచనలు పాటించడమే. ఒక్క వైఎస్సార్‌సీపీతో తప్ప అన్ని పార్టీలతో సావాసం చేసిన ఘనత పవన్ కళ్యాణ్‌కే దక్కింది. పవన్ కళ్యాణ్ చేసేది పార్ట్ టైం పాలిటిక్స్. ఖాళీ ఉన్నప్పుడు వచ్చి షూటింగ్ ఉంటే వెళ్ళిపోతారు.

ఇక, రోడ్డు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మీడియాతో మాట్లాడుతూ.. వరదలను కూడా పవన్ కళ్యాణ్ రాజకీయం చేస్తున్నారు. పవన్ వ్యాఖ్యలు అర్థరహితం. మొదటి దశలోనే రోడ్లపై రూ. 2205 కోట్లు కేటాయించాము. 60 శాతం పనులు పూర్తి చేశాము. వర్షాల కారణంగా ప్రస్తుతం పనులు నిలిచిపోయాయి. 95 శాతం హామీలను అమలు చేశాము. జనసేన జోకర్ పార్టీలా ఉంది. మేనిఫెస్టోను దాచేసి చంద్రబాబు ప్రజలను మోసం చేశారు. పేదల సంక్షేమాన్ని చూసి చంద్రబాబు, పవన్ తట్టుకోలేకపోతున్నారు. చంద్రబాబును సీఎం చేయాలన్నదే పవన్ తాపత్రయం. సోమవారం నుంచి శుక్రవారం వరకు తండ్రీకొడుకులు రాజకీయం చేస్తారు. శని, ఆదివారాల్లో పవన్‌కు కాలోషీట్లు ఇచ్చారు. పనిలేని పవన్.. పిచ్చి స్టేట్‌మెంట్లు ఇస్తున్నాడు. కులాలు, మతాల గురించి పవన్ రాజకీయం చేస్తున్నారు అని విమర్శించారు.

ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారుల నోటీసులు

- మంగళగిరిలో 8 ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారుల నోటీసులు
- ఎమ్మెల్యే సూచనలతో చర్యలకు ఉపక్రమించిన విద్యా శాఖాధికారులు

రాజధాని వార్తలు: మంగళగిరి-మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని మంగళగిరి లో ప్రభుత్వ నిబంధనలను త్రుంగలో త్రొక్కుతూ వ్యాపారమే పరమావధిగా వ్యవహరిస్తున్న 8 ప్రయివేట్ పాఠశాలలకు అధికారులు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లోనే పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ స్టేషనరీ అమ్ముతూ, పిల్లల తల్లిదండ్రులని దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సదరు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ మేరకు స్పందించిన మంగళగిరి మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీ నారాయణ ప్రయివేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు.ఆత్మకూరు బాపూజీ విద్యాలయం,నిర్మల హైస్కూల్,నిర్మల సిబిఎస్ఈ స్కూల్, మంగళగిరిలోని రవీంద్రభారతి స్కూల్,సెయింట్ పీటర్స్ స్కూల్,సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్,నారాయణ స్కూల్,అరవింద పాఠశాలలకు నోటీసులు జారీ చేశారు. ఆయా పాఠశాలల్లోనే నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ (ప్రభుత్వం ముద్రించిన పుస్తకాలు మినహాయించి)యూనిఫామ్స్,టైలు, బ్యాగులు,బెల్టులు విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో తేలింది. భవిష్యత్తులో పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని సదరు నోటీసుల ద్వారా హెచ్చరించారు.

రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి నూతన అధ్యక్ష కార్యదర్శుల ప్రమాణ స్వీకారం

రాజధాని వార్తలు, తాడేపల్లి: రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి నూతన అధ్యక్ష కార్యదర్శుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం రాత్రి మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి బైపాస్ క్రాస్ రోడ్డు లో గల శ్రీ ఫార్చ్యూన్ హోటల్ గ్రాండ్ లో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి మాజీ అధ్యక్షులు జంగాల వెంకటేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ డిస్టిక్ గవర్నర్ తొళ్ల రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి చేసిన విశేష సేవలను ఆయన అభినందించారు. మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్లాలని ఆయన కోరారు.

అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మున్నంగి వివేకానంద రెడ్డి, కాట్రగడ శివన్నారాయణ లను రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ డిస్టిక్ అమర్నాథ్, పరుచూరి కిరణ్ కుమార్, శెట్టి కేశవరావు, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

K
Real Estate Consultants
Srinivas
93912 73419, 9440662699
Amaravati, Guntur
Vijayawada, Vizag

విమానాల్లో సాంకేతిక లోపాలు... ప్రయాణీకుల బెంబేలు

న్యూఢిల్లీ :భారతకు చెందిన విమానాలు తరుచూ సాంకేతిక లోపాన్ని ఎదుర్కొంటున్నాయి. షార్జా నుంచి హైదరాబాద్ ప్రయాణిస్తున్న ఇండిగో విమానం ఇంజిన్‌లో లోపాలు గుర్తించిన పైలట్లు దాన్ని పాకిస్తాన్ లోని కరాచీలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసిన గంటల వ్యధిలోనే ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ విమానం సాంకేతిక సమస్యను ఎదుర్కొంది. శనివారం రాత్రి కేరళలోని కాలికట్ నుంచి దుబాయ్ బయల్దేరిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఆదివారం మస్కట్ లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. విమానంలోని క్యాబిన్ లో కాలిన వాసన రావడంతో దాన్ని ముందుజాగ్రత్తగా ఒమన్ లోని మస్కట్‌కు మళ్లించారు. ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తెలిపింది. దీనిపై విచారణ జరుపుతున్నట్లు డీజీసీఏ అధికారులు వెల్లడించారు.

కాగా, భారతీయ విమానయాన సంస్థల అత్యవసర ల్యాండింగ్‌లు,అనేక విమానాల దారి మళ్లింపుల గురించి అధికారి మాట్లాడుతూ అడిస్ అబాబా నుండి బ్యాంకాక్‌కి వెళ్లే ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ విమానం సాంకేతిక సమస్య కారణంగా జూలై 16న కోల్‌కతా విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శుక్రవారం, శ్రీలంకకు చెందిన విమానం హైడ్రాలిక్ సమస్య కారణంగా చెన్నై విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ అయినట్లు తెలిపారు.

కాగా,ఆదివారం ఉదయం షార్జా నుంచి హైదరాబాద్‌కు వస్తోన్న ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో పైలట్ వెంటనే విమానాన్ని కరాచీలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులను హైదరాబాద్‌కు తరలించేందుకు అదనపు విమానాన్ని కరాచీకి పంపుతున్నట్లు ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. రెండు వారాల్లో కరాచీలో దిగిన రెండో భారతీయ విమానయాన సంస్థ ఇది. ఈ నెల ప్రారంభంలో, ఢిల్లీ నుండి దుబాయ్‌కి వెళ్లే స్పైస్‌జెట్ విమానం ఇండికేటర్ లైట్ సరిగా పనిచేయకపోవడంతో షెడ్యూల్ లేకుండా పాకిస్థాన్ నగరంలో ఆగింది. భారతదేశం నుండి పంపిన ప్రత్యేమ్నాయ విమానంలో 138 మంది ప్రయాణికులు దుబాయ్‌కి బయలుదేరారు. వరుసగా విమానాలలో సాంకేతిక సమస్యలు తలెత్తడంపై ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

"బ్రహ్మాస్త్రం" నుంచి 'కుంకుమల' వీడియో సాంగ్ రిలీజ్

భారీ ఫాంటాసి యాక్షన్ ఎంటర్ టైనర్‌గా బాలీవుడ్‌లో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా సినిమా "బ్రహ్మాస్త్ర". ఈ సినిమా తెలుగులో "బ్రహ్మాస్త్రం" గా రిలీజ్ కానుంది. రాక్ స్టార్ రణ్‌బీర్ కపూర్, అలియా భట్ తొలిసారి జంటగా నటిస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీకి అయాన్ ముఖర్జీ

దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ లెజెండరీ నటుడు అమితాబచ్చన్ తో పాటు టాలీవుడ్ కింగ్ నాగార్జున, నాగిన్ బ్యూటీ మౌనీ రాయ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ కూడా ఈ సినిమాలో కనిపిస్తారని టాక్.

ఇదివరకు ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్లు, టీజర్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా "బ్రహ్మాస్త్రం" చిత్ర యూనిట్ "కుంకుమల" వీడియో పాటను విడుదల చేసింది. ప్రీతమ్ స్వరపరచిన ఈ గీతాన్ని "సిద్ శ్రీరామ్" ఆలపించారు. తెలుగులో చంద్రబోస్ సాహిత్యం అందించారు. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో సెప్టెంబర్ 9న రిలీజ్ కానుంది. హిందీతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేయనున్నారు. తెలుగులో ఈ చిత్రానికి దర్శక దిగ్గజం రాజమౌళి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు.

ఆగస్టు 5న వరలక్ష్మీ వ్రతం-టీటీడీ

రాజధాని వార్తలు, డెస్క్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 5న (శుక్రవారం) వరలక్ష్మీ వ్రతం జరుగుతుంది. ఇందుకోసం రూ.1,001/- చెల్లించి భక్తులు టికెట్ కొనుగోలు చేయవచ్చని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. ఒక టికెట్‌పై ఇద్దరు గృహస్తులను అనుమతిస్తారు. తిరుచానూరులోని ఆస్థానమండపంలో శుక్రవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు వరలక్ష్మీవ్రతం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. వరలక్ష్మీ వ్రతం కారణంగా దేవాలయంలో జరిగే అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, సహస్ర దీ పాలంకరణ సేవ, బ్రేక్ దర్శనాన్ని టీటీడీ రద్దు చేసింది. ఈ వ్రతం టికెట్లను త్వరలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కేటాయిస్తారు.

హిందూ మహిళలంతా వరలక్ష్మీ వ్రతాన్ని చిత్త శుద్ధితో చేస్తారు. భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మీ దేవి. ఈ వ్రతాన్ని ఆచరించడానికి ఏ నియమాలు, మడులు అవసరం లేదు. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడంవల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధించి, సకల శుభాలుకలుగుతాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అర్థం కూడా ఉంది.

వ్రత విధానం

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి, ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటుచేసుకోవాలి. ఈ మండపం పైన బియ్యపు పిండితో ముగ్గువేసి, కలశం ఏర్పాటుచేసుకోవాలి. అమ్మవారి ఫొటో లేదా రూపును తయారుచేసి అమర్చు కోవాలి. పూజాసామగ్రి, తోరణాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచాలి. తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాయాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి, ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరాలను తయారుచేసుకుని, పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరాలను పూజించి ఉంచుకోవాలి. ఆవిధంగా తోరాలను తయారుచేసుకున్న తరువాత పూజకు సిద్ధంకావాలి.

విఐటి-ఎపి మెరిట్ స్కాలర్‌షిప్‌లు

విఐటి వ్యవస్థాపక,ఛాన్సలర్ డా. జి. విశ్వనాథన్

- **విఐటి - ఎపి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అండర్ గ్రాడ్యుయేట్ / పోస్ట్ గ్రాడ్యుయేట్ నాన్-ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌ల కొరకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు**

రాజధాని వార్తలు, అమరావతి: 2022-23 విద్యా సంవత్సరం నుండి మొదలయ్యే నాన్-ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లైన బిబిఎ, బి.కామ్., లా, బి.ఎస్.సి. మరియు బి .ఏ . మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో జివి మెరిట్ స్కాలర్‌షిప్ మరియు రాజేశ్వరి అమ్మల్ మెరిట్ స్కాలర్‌షిప్ లను విఐటి వ్యవస్థాపకుడు ఛాన్సలర్ డా. జి. విశ్వనాథన్ ప్రకటించారు.

విఐటి-ఎపి వైస్ ఛాన్సలర్ డా . ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ జివి మెరిట్ స్కాలర్‌షిప్ దేశవ్యాప్తంగా ఏ బోర్డు టాపర్‌కైనా ఈ స్కాలర్‌షిప్ కింద, ప్రవేశం పొందవచ్చని అభ్యర్థికి అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం యొక్క అన్ని సంవత్సరాలకు 100% స్కాలర్‌షిప్ లభిస్తుందని తెలిపారు. అదే విధంగా' రాజేశ్వరి అమ్మల్ మెరిట్ స్కాలర్‌షిప్ పొందటానికి అభ్యర్థి దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం నుంచైనా జిల్లా టాపర్‌గా ఉండాలి. ఈ స్కాలర్‌షిప్ ద్వారా అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం యొక్క అన్ని సంవత్సరాలకు ట్యూషన్ ఫీజులో 50% స్కాలర్‌షిప్‌కు అర్హులు. జిల్లా టాపర్ అమ్మాయి అయితే, ఆమెకు అదనంగా 25% స్కాలర్‌షిప్ లభిస్తుంది, అది 75% స్కాలర్‌షిప్ అవుతుందని వివరించారు .

విఐటి-ఎపి రిజిస్ట్రార్ డా .జగదీష్ చంద్ర ముదుగంటి మాట్లాడుతూ జివి మెరిట్ స్కాలర్‌షిప్ కింద పోస్ట్ గ్రాడ్యుయేట్ విభాగంలో అండర్ గ్రాడ్యుయేట్ పరీక్షలో 9.0 సిజిపిఏ / 90% మార్కులు సాధించిన అభ్యర్థులందరికీ 100% స్కాలర్‌షిప్‌తో అన్ని పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి అర్హులు. అలాగే రాజేశ్వరి అమ్మల్ మెరిట్ స్కాలర్‌షిప్ కింద అండర్ గ్రాడ్యుయేట్ పరీక్షలో 8.0 సిజిపిఏ / 80% మార్కులు సాధించిన అభ్యర్థులందరికీ 50% స్కాలర్‌షిప్‌తో అన్ని పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి అర్హులు. అలాగే ఈ అర్హత సాధించింది అమ్మాయి అయితే, ఆమెకు అదనంగా 25% స్కాలర్‌షిప్ లభిస్తుంది, అది 75% స్కాలర్‌షిప్ అవుతుందని వివరించారు .

విఐటి-ఎపి అడ్మిషన్స్ డైరెక్టర్ డా. కె. మనివన్నన్ మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరం నుండి నాన్-ఇంజనీరింగ్ కార్యక్రమంలో ఈ మెరిట్ స్కాలర్‌షిప్‌లను పొందవచ్చని తెలిపారు. ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూలై 31, 2022 అని తెలిపారు. మరిన్ని వివరాల కోసం, దయచేసి www.vitap.ac.in వెబ్ సైట్ ను సందర్శించటం లేదా admission@vitap.ac.in కు ఇ-మెయిల్ పంపవచ్చు లేదా 7901091283 కు కాల్ చేసి వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు .

K
Real Estate
Consultants

Srini
93912 73419
9440662699
Amaravati,
Guntur
Vijayawada

పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

- పశ్చిమ ఆస్ట్రేలియాతో ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సు
- ఎనిమిది ఎంఓయూలపై ఇరు ప్రభుత్వాల సంతకాలు
- ఎనర్జీ, ఎడ్యుకేషన్, టూరిజం రంగాలపై ఆస్ట్రేలియా ఆసక్తి
- ఏపీ, ఆస్ట్రేలియా మధ్య 69 శాతం పెరిగిన వాణిజ్య కార్యకలాపాలు
- సిస్టర్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న ఆస్ట్రేలియా
- సదస్సుకు హాజరైన మంత్రులు గుడివాడ, బుగ్గన

రాజధాని వార్తలు, విశాఖపట్నం: అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్.. పెట్టుబడులకు స్వర్గధామంగా ఉందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఐటీ-పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ ఆస్ట్రేలియా (డబ్ల్యూఏ) మధ్య పెట్టుబడులే లక్ష్యంగా విశాఖ నగరంలో 'వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సు' శనివారం జరిగింది. ఈ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు బుగ్గన, గుడివాడ హాజరుకాగా.. పశ్చిమ ఆస్ట్రేలియా తరఫున డిప్యూటీ ప్రీమియర్ రోజర్ కుక్, అంతర్జాతీయ విద్య, కల్చరల్ మంత్రి డేవిడ్ టెంపుల్‌మేన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా.. ఏపీని సిస్టర్ స్టేట్‌గా గుర్తించడంతోపాటు ఈ బంధాన్ని మరింత బలోపేతం చేయడం.. పెట్టుబడులు పెట్టేందుకు సాంకేతిక సహకారం, నైపుణ్యం అందించే అంశాలపై ఇరు ప్రాంతాల ప్రతినిధులు చర్చించారు. ముందుగా.. పరిశ్రమలు, అంతర్జాతీయ విద్య, గనులు మొదలైన అంశాలపై వేర్వేరుగా సెషన్లు నిర్వహించారు. ఏపీ, ఆస్ట్రేలియాలో ఉన్న అవకాశాలపై చర్చించారు. అనంతరం జరిగిన వ్యూహాత్మక సదస్సులో పలు అంశాలపై పరస్పర అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ)లు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు బుగ్గన, గుడివాడతోపాటు ఆస్ట్రేలియా ప్రతినిధి రోజర్ కుక్ మాట్లాడారు.

నైపుణ్యాభివృద్ధి దిశగా ఏపీ..

బుగ్గన ఏమన్నారంటే.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కోసం కృషిచేస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ జరిగితే.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అందుకే మల్టీనేషనల్ ఏజెన్సీల సహకారంతో అడుగులు వేస్తున్నాం. అంతర్జాతీయ విద్య విషయంలోనూ రాష్ట్రం పురోగమించింది. గడిచిన మూడేళ్ల నుంచి రాష్ట్ర జీడీపీ రేటు వృద్ధి చెందుతోంది. వాణిజ్య రంగంలో ఎప్పటికప్పుడు మౌలిక సదుపాయాలు ఆధునీకరించుకుంటూ అడుగులు వేస్తున్నాం.

ముఖ్యంగా వివిధ కీలక రంగాల్లో సాంకేతికతని అందిపుచ్చుకుంటున్నాం. ఏపీలో నైపుణ్యం కలిగిన మానవ వనరులకు కొదవలేదు. దేశంలోకంటే ఎక్కువమంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు ఇక్కడ ఉన్నారు. వొకేషనల్ ట్రైనింగ్ అందితే విద్యార్థులు మరింత నైపుణ్యవంతులవుతారు. ఈ దిశగా పశ్చిమ ఆస్ట్రేలియా ఆలోచన చేయాలి. అదేవిధంగా మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. అన్ని రంగాల్లోనూ పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై దృష్టిసారించాలి.

మంత్రులు గుడివాడ, బుగ్గన, పశ్చిమ ఆస్ట్రేలియా డిప్యూటీ ప్రీమియర్ రోజర్ కుక్ సమక్షంలో ఒప్పంద పత్రాలతో ఇరు ప్రభుత్వాల ప్రతినిధులు

ఏపీ-ఆసీస్ బంధంతో మార్కెట్ వృద్ధి..

మంత్రి గుడివాడ ఏమన్నారంటే.. వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సు ద్వారా భారత్-పశ్చిమ ఆస్ట్రేలియా మధ్య బంధం మరింత బలోపేతం అయ్యేందుకు ఇదే గొప్ప అడుగు. రాబోయే ఇరవై ఏళ్లలో ఇరు ప్రాంతాల మధ్య మార్కెట్ వృద్ధి అవకాశాలు మరింత పెరగనున్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాల్లో రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఏపీ, ఆస్ట్రేలియా మధ్య వాణిజ్య కార్యకలాపాల వృద్ధి 69.08 శాతంగా ఉంది.

రాష్ట్రంలో కొత్తగా నాలుగు పోర్టులు, తొమ్మిది ఫిష్ ల్యాండింగ్ సెంటర్లని ఏర్పాటుచేస్తున్నాం. మెరైన్ ఉత్పత్తుల ఎగుమతి దిగుమతులకు ఇవి ఎంతగానో దోహదపడతాయి. కార్గో హ్యాండ్లింగ్‌లోనూ ఏపీ దేశంలో రెండో స్థానంలో ఉంది. పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించేందుకు సింగిల్ విండో విధానం ద్వారా 21 రోజుల్లో అనుమతులు మంజూరు చేస్తున్నాం. ఐటీ రంగంలో పెట్టుబడులకు ఏపీలో మంచి అవకాశాలున్నాయి. భూములూ సిద్ధంగా ఉన్నాయి. బీచ్ ఐటీ కాన్సెప్ట్‌తో ఐటీ పరిశ్రమలకు మంచి వాతావరణాన్ని అందిస్తున్నాం.

కలిసి పనిచేసి చరిత్ర సృష్టిద్దాం : రోజర్‌కుక్

సోదర రాష్ట్రంతో కలిసి పనిచేసి చరిత్ర సృష్టించేందుకు, సరికొత్త ఆలోచనల్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నందుకు చాలా సంతోషిస్తున్నాం. ఈ సదస్సుతో రెండు ప్రభుత్వాల మధ్య బంధం మరింత బలోపేతం అవుతుంది. అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ రంగానికి ఏపీ నిలయంగా ఉంది. పాడి, మత్స్య సంపద, ఆక్వాకల్చర్ రంగాల్లో ఇక్కడ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రపంచంలోనే ప్రముఖ పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్ విద్య, పరిశోధనల్లో అవకాశాలను అందిస్తుండటం విశేషం. ప్రస్తుతం చేసుకున్న ఒప్పందాలతో ఇరు దేశాలు అనేక రంగాలలో అవకాశాలను పెంపొందించుకుంటాయి. ఆంధ్రప్రదేశ్‌తో సుసంపన్నమైన భవిష్యత్తును పశ్చిమ ఆస్ట్రేలియా కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను.

ఏపీ, డబ్ల్యూఏ మధ్య ఎనిమిది ఒప్పందాలు..

ఏపీలో గనులు, ఖనిజాలు, విద్య, నైపుణ్యం, విద్యుత్, పరిశ్రమలు, తయారీ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి, సాంకేతిక సహకారం, నైపుణ్యాలు అందించేందుకు పశ్చిమ ఆస్ట్రేలియా ముందుకొచ్చింది. ఎనిమిది అంశాలపై రోజర్ కుక్ సారథ్యంలో ఆ రాష్ట్ర ప్రతినిధి బృందం.. ఏపీ మంత్రుల సమక్షంలో ఎంఓయూలపై సంతకాలు చేశారు. ఒప్పందాల వివరాలివీ..

- అంతర్జాతీయ విద్య, నైపుణ్య సహకారం కోసం ఆస్ట్రేలియా ఇంటర్నేషనల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఏఐసీఎస్) డైరెక్టర్ పర్సెస్ ప్రాఫ్‌తో ఒప్పందం.
- విద్యుత్‌కు సంబంధించిన సవాళ్లను అధిగమించే విధానాలలో పరిశోధనాత్మక తోడ్పాటు కోసం 'ఫ్యూచర్ బ్యాటరీ'తో ఏపీఈడీబీ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం.
- ఏరో స్పేస్ రంగానికి చెందిన అంతరిక్ష సాంకేతిక అంశంలో పరస్పర సహకారం కోసం 'స్పేస్ ఏంజిల్' సంస్థతో ఏపీఈడీబీ ఎంఓయూ.
- విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 'విలేజ్ ఎనర్జీ' సంస్థ సీఈఓ వేన్ లూబిస్ కాస్‌తో ఎంఓయూ.
- నైపుణ్యం, వొకేషనల్ ట్రైనింగ్‌కి సంబంధించిన సహకారం కోసం 'ఫినిక్స్ అకాడమీ'తో ఒప్పందం.
- పశ్చిమ ఆస్ట్రేలియాలోని విద్యుత్ రంగానికి సంబంధించిన 'ఆస్ట్రేలియన్ ఎనర్జీ స్టోరేజ్' కంపెనీతో అవగాహన.
- వైద్య పరికరాల తయారీ సంస్థ 'హెల్త్ ఇంటిగ్రా ప్రైవేట్ లిమిటెడ్'తో అత్యాధునిక పరికరాల తయారీకి ఎంఓయూ.
- 'హెల్త్ ఇంటిగ్రా ప్రైవేట్ లిమిటెడ్' అనే వైద్య పరికరాల తయారీ సంస్థతో ఏపీఈడీబీ ఒప్పందం. పలు కీలక అంశాల్లో పరస్పర అవగాహనతో కలిసి పనిచేయడానికి అంగీకారం.
- మత్స్య రంగానికి సంబంధించిన అంశాలలో కలిసి పనిచేయడానికి వీలుగా పశ్చిమ ఆస్ట్రేలియాకు చెందిన 'ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ' (సీసీఐడబ్ల్యూఏ) వాణిజ్య పెట్టుబడుల హెడ్ మైకేల్ కార్టర్‌తో ఏపీఈడీబీ ఒప్పందం.

ఇక ఈ సదస్సులో ఏపీఎస్ఎస్డీసీ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ గుమ్మళ్ల సృజన, భూగర్భగనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి.. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్, విద్యుత్ శాఖ జేఎండీ పృథ్వితేజ్ ఇమ్మాడి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీ ప్రసాద్, రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ బాలయ్య, ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుదర్శన్‌బాబు, ఆంధ్రప్రదేశ్ సీఐఐ చైర్మన్ నీరజ్ శారద, ఇండియ గల్ఫ్ఇన్వెస్ట్‌మెంట్%--%ట్రేడ్ కమిషనర్ నషిద్ చౌదరి, ఏపీ ఈడీబీ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్‌తో పాటు పరిశ్రమలు, ఏపీఐఐసీ అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

RAJADHANI CLASSFIED Ad. Call
9440662699 rajadhanivartalu.com

విద్య

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726

■ జెమ్స్ స్కూల్
సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ : 130492, డోర్ నెంబర్:145 ఆర్టిపిడికె టౌన్షిప్, ఆపోజిట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510 , ఆంధ్రప్రదేశ్
అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666
ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666
ఇమెయిల్:
info.guntur@gemspublicschools.co.in
వెబ్ : gemspublicschool-guntur.co.in
ఫేస్బుక్ : @gpsguntur

హాస్పిటల్స్

- అక్షఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యంఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి 7981075683, 9652246869
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, 87902 27564
- శాస్త్రి బామ్, ఆయుర్, మంగళగిరి 7999959999
- నుఫేస్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

సంస్థలు / విక్రేతలు

- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్,9394139239, 8143444459
- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ ,మాస్క్స్, 001-2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306

ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613

Apartment for Sale
Sri Vallabha Heights,Devapuram 1st line, Guntur town, Sft: 1750 Northeast facing
* Car parking available * 3rd floor, 3 bed rooms * Apartment construction in 2017, 4 years old, Call : 9440662699

'S' Rice Suppliers
Eat Healthy
Ph: 9849741984

CONTRACT PROJECT JOBS

1) 2 years Java experience who are interested to work on C++ and QT programming work - 4 positions

2) 2 years in database experience - 2 positions

3) 2 years in Networking - 1 position

4) 2 years in Testing- 2positions
5) 2 years in GIS experience - 3 positions

Contact:
Ramana-+919949794297
ramana@sresol.com

POSH LOOK
Wholesale dealer
Marble Sheets for walls
Furnitue, Floorings
Contact Devamani: 9123587665, Vijayawada

Visit us at
rajadhanivartalu.com

Printed & Published by Pattan